చింతపల్లి : రోడ్ షోలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, పక్కన మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డితో కలిసి చింతపల్లిలో రోడ్ షో

మాల్, మే 10: అసత్య ప్రచారంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం చింతపల్లి మండల కేంద్రంలో ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు నోటికొచ్చిన మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.అనంతరం కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యుత్, నీళ్లు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోకుండా ఆరు గ్యారెంటీలు అంటూ ఇంక ప్రజలు, రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పాలకులకు గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, వడ్త్యా రమేశ్, బిల్యానాయక్, కిషన్ నాయక్, గిరిధర్, అశోక్ పాల్గొన్నారు.

రోడ్ షోకు హాజరైన ప్రజలు

మోదీకి దమ్ముంటే ఆదానీ, అంబానీపై రైడ్స్ చేయించాలి

- పదేండ్ల పాలనలో దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టారు
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

నకిరేకల్ : జన జాతర సభలో మాట్లాడుతున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

నకిరేకల్, మే 10 : మోదీకి దమ్ముంటే ఆదానీ, అంబానీపై ఈడీ, ఐటీ రైడ్స్ చేయించి డబ్బులు బయటకు తీయాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ పదేండ్ల పాలనలో దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో గద్దె దించాలని, కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నకిరేకల్ మినీ స్టేడియంలో గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షతన జన జాతర సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ బీజేపీకి ఓటు వేస్తే రాజ్యాంగం అభద్రతలో పడినట్లే నన్నారు. ప్రాథమిక హక్కులు హరించబడతాయని తెలిపారు. ఇండియా కూటమి ప్రధాన లక్ష్యం పేదల సంక్షేమం, రాజ్యాంగాన్ని సంరక్షించడమేనని చెప్పారు. మోదీ సర్కారు ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా కార్పొరేట్లకు దారాదత్తం చేసిందన్నారు. ప్రజలను మోదీ రెచ్చగొట్టి ఎన్నికలలో లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. నాడు ఆయన ఇచ్చిన హామీలు ఎక్కడ అమలయ్యాయో చెప్పాలన్నారు. పదేళ్ల పాలనలో మోదీ మిత్రులే ధనవంతులయ్యారన్నారు. సభలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామేల్, బత్తుల లక్ష్మారెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ పాల్గొన్నారు.

కుల వృత్తులకు పూర్వ వైభవం తెచ్చిన ఘనత కేసీఆర్‌దే

- ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న కొండూరు సత్యనారాయణ

నల్లగొండ రూరల్, మే 10: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ ,కాంగ్రెస్ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్న బీజేపీని, మోసపూరిత ఆరు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలను ఈ ఎన్నికల్లో బొంద పెట్టాలన్నారు. బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా ,విద్యాపరంగా ఉన్నత స్థాయికి తీసుకురావడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 10నుంచి 12 స్థానాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంబీసీలు,బీసీలు బీఆర్ఎస్ అండగా ఉన్నామన్నారు. సమావేశంలో రజక సంఘాల జిల్లా కన్వీనర్ పగిళ్ల సైదులు జిల్లా నాయకులు భీమనపల్లి నగేశ్, శేఖర్ ,కార్యదర్శి శ్రీని వాస్, సట్టు శంకర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

CHANGE OF NAME
★I, M RAVINDHARREDDY,R/o.2-135, Main Bazar, Kamala Chervu, Garidepally Mdl, Suryapet, TS- 508201, I Changed my name as MULAGUNDLA RAVINDER REDDY, S/o.MULAGUNDLA RAMREDDY
NT-327820

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఫుల్ 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
ప్రతి అదనపు లైన్‌కు 50/-
నమస్తే తెలంగాణ దినపత్రిక కార్యాలయం,
సర్క్యులేషన్ : 9182777626 | సర్క్యులేషన్ : 9182777635 | టీవర్కర్స్ : 9182777635
మార్కెటింగ్ : 9182777059 | మార్కెటింగ్ : 9182777630 | మార్కెటింగ్ : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | సూర్యాపేట : 9182777630 | ఖమ్మం : 9182777638

క్యామ మల్లేశ్‌ను ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపండి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నార్కట్‌పల్లిలో ఇంటింటికీ ప్రచారం

నార్కట్‌పల్లిలో వృద్ధురాలిని ఓటు అభ్యరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చండూరు : కస్తాలలో ఉపాధి హామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి

మర్రిగూడ: తమ్మడపల్లిలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న క్యామ మల్లేశ్ కూతురు ఆరోహిణి

నార్కట్‌పల్లి, మే 10 : సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైందని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను ఆశీర్వదించి పార్లమెంట్ పంపాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. భువనగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం మండలకేంద్రంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, మేకల రాజిరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, దుబ్బాక శ్రీధర్, బొబ్బలి దేవేందర్, మధు పాల్గొన్నారు.

- చండూరు : క్యామ మల్లేశ్‌కు మద్దతుగా రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి మండలంలోని కస్తాలలో శుక్రవారం ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి కారు గుర్తుపై ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటల వెంకన్న, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షుడు కురుపాటి సుదర్శన్,గ్రామాధ్యక్షుడు దోటి శ్రీనివాస్,నాయకులు గుండుమల్ల శ్రీనివాస్, బొమ్మరబోయిన వెంకటేశ్, వెంకన్న, బ్రహ్మానందరెడ్డి, కోటిరెడ్డి,శంకర్, రమేశ్ పాల్గొన్నారు.
- మర్రిగూడ : మండలంలోని తమ్మడపల్లిలో క్యామ మల్లేశ్ కుమార్తె ఆరోహిణి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరాడంబరుడైన మల్లేశ్ నిత్యం ప్రజల్లో సామాన్యమైన వ్యక్తిత్వం గలవాడని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అయిలీ లక్ష్మన్ సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు కొట్టం శివ యాదవ్, నాయకులు మేకల గోవర్ధన్ రెడ్డి, చల్లం వెంకటేశ్, యంజాల యాదగిరి, కొట్టం బద్రి యాదవ్, కాసోజు వెంకటాచారి, కొట్టం కొండయ్య,జంగయ్య, యంజాల అనిల్, శ్రీనివాస్, చల్లం చింటు, జిల్ల శివ, సంజీవ, వెంకటేశ్, గోరెపాషా,మునీర్ పాల్గొన్నారు.
- కట్టంగూర్ : క్యామ మల్లేశ్ గెలుపును కాంక్షిస్తూ కట్టంగూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు నాయకులు పోగుల నర్సింహ, చౌగోని జనార్దన్, పెద్ది బాలనర్సయ్య, రెడ్డిపల్లి మనోహర్, ఐతగోని సైదులు, గోగు బాలసైదులు, అంతటి గణేశ్, సైదులు, అంతటి నగేశ్, అంతటి అంజయ్య జిల్లా యాదయ్య, హుస్సేన్, పోగుల అంజయ్య పాల్గొన్నారు.
- నార్కట్‌పల్లి : క్యామ మల్లేశ్‌కు మద్దతుగా నార్కట్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి కూలీలను ఓటు అభ్యర్థించారు.
- శాలిగౌరారం: క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని మండలంలోని జాలోనిగూడెం, రామగిరి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐతగోని వెంకన్న గౌడ్, చాడ హతీశ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, ని సాయిబాబా, బడేసాబ్ పాల్గొన్నారు.
- మునుగోడు : క్యామ మల్లేశ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నదని, ఓటర్లు గమనించాలని సూచించారు.
- చిట్యాల : చిట్యాల మున్సిపాలిటీతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ నాయకులు మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. పిట్టంపల్లిలో ఎంపీటీసీ సభ్యుడు దేవరపల్లి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ ఈసం బాబు, ఉరుమడ్లలో ఎంపీటీసీ ఫోరం మండలాధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య, సుంకరి యాదగిరి, ఉయ్యాల నాగరాజు, దోటి భిక్షం, ఆవుల నర్సింహ, ఉయ్యాల లింగస్వామి పాల్గొన్నారు.

కట్టంగూర్: ముత్యాలమ్మగూడెంలో ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ బలరాములు

శాలిగౌరారం : జాలోనిగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్, హతీశ్‌రెడ్డి

నార్కట్‌పల్లి: జువ్విగూడెంలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిట్యాల : పిట్టంపల్లిలో వాహనదారుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీటీసీ సత్తిరెడ్డి

కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలం

- జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం

గట్టుప్పల్, మే 10 : మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గంలోని లక్షన్నర పద్మశాలీలు ఆలోచించాలని, ఓటు ద్వారా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చిందని తెలిపారు. చేనేత పథకాల కొనసాగింపు పై సమాధానం అడిగితే పొంతన లేకుండా ఏదో చేస్తామంటూ కాంగ్రెస్ నాయకులు కరపత్రాలు విడుదల చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు?. 2024- 25 బడ్జెట్లో చేనేతలకు నిధులు కేటాయించకుండానే అదనపు పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అవ్వారి గీతా శ్రీనివాస్, ఎంపీటీసీ చెరిపల్లి భాస్కర్, పున్న కిశోర్, కర్నాటి అబ్బయ్య, మోదుగు శంకర్‌రెడ్డి, కర్నాటి వెంకటేశం, జలాలుద్దీన్, పెదగాని శ్రీను, నారని జగన్, నేలంటి వెంకటేశం, పున్న ఆనంద్, పున్న చంద్రశేఖర్, ఒర్సు శ్రీను, నేలంటి రాజు, నగేష్, స్వామి పాల్గొన్నారు.

ఎన్‌జీ కళాశాలలో రీసెర్చ్ సెంటర్‌కు సెనేట్ ఆమోదం

రామగిరి, మే 10 :నల్లగొండ పట్టణంలోని ఎన్‌జీ, ఉమెన్స్ కళాశాలల్లో పలు కోర్సుల్లో రీసెర్చ్ సెంటర్స్ ఏర్పాటుకు, పరీక్షల మూల్యాంకనానికి ఎంజీయూ సెనేట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఎంజీయూ ఆర్ట్స్ బ్లాక్ సమావేశ మందిరంలో శుక్రవారం వీసీ చొల్లేటి గోపాల్‌రెడ్డి అధ్యక్షతన మహాత్మాగాంధీ యూనివర్సిటీ 8వ అకాడమిక్ సెనేట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వీసీ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఎంజీయూలో చేసిన అభివృద్ధి, మార్పులు, న్యాక్ గ్రేడ్ పెంపు అంశాలను వివరించారు.

నల్లగొండలోని ఎన్‌జీ, ఉమెన్స్ కళాశాలలో రీసెర్చ్ సెంటర్స్ ఏర్పాటు చేయడంతోపాటు పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం గైడ్‌షిప్ ఇచ్చినట్లు చెప్పారు. సమావేశంలో ఎం జీయూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆకుల రవి, సీఓఈ జి.ఉపేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి, వివిధ విభాగాల బాధ్యులు, అధికారులు, ఉమ్మడి జిల్లాలోని అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

వివిధ విభాగాల డీన్స్ డుమ్మా

సమావేశానికి అన్ని విభాగాల డీన్స్ విధిగా హాజరుకావాలి.

కానీగా ఎంజీయూలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధ్యాపకులపై కోర్టు కేసులున్నప్పటికీ వీసీ వారికి ఈసీ(వర్సిటీ పాలక మం డలి) ఆమోదంతో ప్రొఫెసర్ల పదోన్నతులు, మరి కొందరికీ డీన్స్‌గా కూడా అవకాశం కల్పించారు. కాగా సొంత వర్సిటీలో పనిచేస్తున్న బిజినెస్ మేనేజ్‌మెంట్, ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్లు హాజరుకాకపోవగడం గమనార్హం.

బీఆర్ఎస్ నేత నల్లమోతు సిద్ధార్థ పరామర్శ

మిర్యాలగూడ, మే 10: పట్టణంలోని రాంనగర్‌బంధం 4వ వార్డు బీఆర్ఎస్ కార్యకర్త చిలుకూరి నరేశ్ తండ్రి భిక్షం గుండెపోటుతో గురువారం మృతిచెందారు. బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ, నాయకులు అన్నబీమోజు నాగార్జునచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి శుక్ర వారం భిక్షం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ఆరుగురి నామినేషన్లు తిరస్కరణ

నల్లగొండ, మే 10 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఆరుగురి అభ్యర్థుల నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. మొత్తం 69 మంది అభ్యర్థులు 117 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా శుక్రవారం నల్లగొండలోని కలెక్టరేట్‌లో అధికారులు నామినేషన్లను పరిశీలించారు. పలు కారణాలతో ఆరుగురి అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించగా మిగిలిన 63 మంది అభ్యర్థులవి ఆమోదించారు. ఈ నెల 13 వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉన్నది.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

తిప్పర్తి, మే 10: అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నసూరారం గ్రామంలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నారగోని నాగయ్య (37) తనకు ఉన్న వ్యవసాయ భూమితో పాటు అదనంగా మూడు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ సీజన్‌లో బోర్లు పోయక వరి పంట పూర్తి గా ఎండిపోయింది. మళ్లీ బోర్లు వేయడంతో పాటు ఇంటి నిర్మాణం కోసం రూ. 20 లక్షల వరకు అప్పు అయ్యింది. దాంతో మనస్తాపం చెంది అప్పు తీర్చే మార్గం లేక ఈ నెల 9న ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నల్లగొండలోని ప్రైవేటు దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. భార్య నారగోని సురాంభి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రాంమూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ చేయూత

నల్లగొండ రూరల్, మే 10: నల్లగొండ పట్టణానికి చెందిన చిలుకూరి శంకరాచారి, స్వాతి దంపతుల కుమార్తె రేణుశ్రీ గుండెకు రంధ్రంతో హైదరాబాద్‌లోని రెయిబో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ నిర్వాహకులు శుక్రవారం రేణుశ్రీ చికిత్స నిమిత్తం రూ. 20,200 నల్లగొండలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గతంలో ఈ పాపకు చికిత్స నిమిత్తం వారి కుటుంబ సభ్యులు రూ. 3లక్షలు ఖర్చు చేసి అప్పు చేసి వైద్యం చేయించినట్లు తెలిపారు.

ఈఏపీఈసెట్‌కు 368మంది విద్యార్థుల హాజరు

రామగిరి, మే 10 : నల్లగొండలోని ఎస్ పీఆర్ స్కూల్ ఆవరణలోని ఆన్‌లైన్ పరీక్ష కేంద్రంలో తెలంగాణ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(టీఎస్ ఈఏపీ సెట్-2024) నాలుగో రోజు శుక్రవారం నల్లగొండలో ప్రశాంతంగా సాగింది. కాగా ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశానికి ఉదయం జరిగిన పరీక్షకు 185 మంది విద్యార్థులకు గాను మొత్తం హాజరైనట్లు కేంద్రం నిర్వాహకులు నీలంరెడ్డి వెల్లడించారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 185 మందికి ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైన్నట్లు పేర్కొన్నారు. మొత్తం 368మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.

విద్యుదాఘాతంలో బర్రె మృతి

హాలియా, మే 10 : మండలంలోని యాచారం గ్రామంలో శుక్రవారం విద్యుదాఘాతంతో బర్రె మృతి చెందింది. గ్రామానికి చెందిన అంజయ్య తన బర్రెను మేత తోలుకెళ్లాడు. అక్కడ కిందికి వేలాడుతున్న తీగ తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. బర్రె విలువ రూ. 70వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

కంచర్ల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

మిర్యాలగూడ: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చందంపేట : చిత్రీయాలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొండమల్లేపల్లి: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

- గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం

నల్లగొండ, మే 10: బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 34వ వార్డు మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, 41వ వార్డు ఇన్‌చార్జి యాట జయప్రదా రెడ్డి ఓటర్లను కోరారు. స్థానిక 34, 41వ వార్డుల్లో న్యూవీటి కాలనీ, పద్మావతి కాలనీల్లో శుక్రవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు కార్యక్రమంలో రావు ల రేణుక, నాగులపల్లి శ్యాంసుందర్, శ్రీపాద కృష్ణమాచారి, రేగట్టె మహేందర్ రెడ్డి, బండ మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రామచంద్రా రెడ్డి, కాసాని రాజు, చింతపల్లి రాజిరెడ్డి, బీరెడ్డి వాసుదేవ రెడ్డి, లెంకల వెంకట్ రెడ్డి, వసుకుల పూజిత, మమత రేణుక, నాంపల్లి గణేశ్, సతీశ్ రెడ్డి కిరణ్, భూతరాజు పాల్గొన్నారు

- మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాశ్‌నగర్, రెడ్డికాలనీ, షాబునగర్, సుందర్‌నగర్, నందిపాడు క్యాంప్, చైతన్యనగర్, తాళ్లగడ్డ, ముత్తిరెడ్డికుంటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లు మాట్లాడుతూ ప్రజలు ఆలోచించి పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎంలో రెండో సంఖ్య కారు గుర్తుకు ఓటు వేసి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నల్లమోతు సిద్ధార్థ, అన్నబీమోజు నాగార్జునచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కాసుల రఘుమారెడ్డి, గుడిసె దుర్గాప్రసాద్, పూనాటి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.
- దామరచర్ల : మండలంలోని వీర్లపాలెం, దామరచర్ల, వాచ్యాతండా, కొండ్రపోల్, కేజేఆర్‌కాలనీల్లో కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వీర్లపాలెం ప్రచారంలో పాల్గొన్న నారాయణరెడ్డి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని తిరిగి కోరుకుంటున్నారని పార్లమెంటు ఎన్నికల్లో తమ సత్తాచూపుతామని తెలుపుతున్నారన్నారు. కార్యక్రమంలో కోట్యానాయక్, బాలూనాయక్, హన్మిరెడ్డి, నాగరాజు, శ్రీను నాయక్ దామరచర్లలో రైతు బంధు సమితి మాజీ మండ లాధ్యక్షుడు వీరకోటిరెడ్డి, వెంకటేశ్వర్లు, వీరబాబు, కందుల నాగి రెడ్డి, కొండారపు వీరసైదులు, నాగేశ్వర్‌రావు, కృష్ణయ్య, వాచ్యా తండాలో మాజీ సర్పంచ్ లావూరి శ్రీనునాయక్, లింగా నాయక్, సరోజ, రాగ్యానాయక్, కేజేఆర్‌కాలనీలో ఎంపీటీసీ వీరూనాయక్, ప్రకాశ్‌నాయక్ పాల్గొన్నారు.
- చందంపేట : మండలంలోని చిత్రియాల, పెద్దమూల, నల్లచెలమూల, బుడ్డోనితండా, రేకులగడ్డ, యాపలపాయతండా, ఉస్మాన్ కుంట, బొల్లారం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటికీ తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, జర్పుల లోక్యనాయక్, నాయకులు కేతావత్ శంకర్‌నాయక్, పొలగోని సత్యనారాయణ, మోహన్‌కృష్ణ, నెహ్రూనాయక్, రాములుగౌడ్, వెంకటయ్య, బాలవర్దిరాజు పాల్గొన్నారు.
- కొండమల్లేపల్లి : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకులు పెద్ది శెట్టి సత్యనారాయణ, దాచేపల్లి నరేందర్, వరి కుప్పల పాండు, తొటపల్లి శ్రీను, రమావత్ జవాహర్‌లాల్, తొటపల్లి వెంకటేశ్, రమేశ్, కృష్ణయ్య, శ్రీను, పాల్గొన్నారు.
- గుర్రంపోడ్